క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



ఏటూరునాగారం: ఏటూరునాగారం ఎస్సైగా గుర్రం కృష్ణప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై దేగల రమేష్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ వీఆర్‌కు అటాచ్ చేయగా బదిలీపై వెళ్లారు. చిట్యాలలో పనిచేస్తున్న కృష్ణప్రసాద్ ఏటూరునాగారం బదిలీపై వచ్చారు. స్టేషన్‌లోని సిబ్బంది ఆయనను కలిసి పరిచయం చేసుకున్నారు.

నియామకం



ఏటూరునాగారం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏటూరు నాగారం మండల యూత్ కన్వీనర్ గా కుదురుపాక రాజేష్ నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మురళికృష్ణ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రాజేష్‌కు నియామకపత్రాన్ని మురళికృష్ణ అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంచెర్ల నాగేశ్వరరావు, బట్ట గోపి, కర్ల రాజు రెబ్బల సత్యం, చెన్న రమేష్, కోపిరి వంశీ పాల్గొన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం: కన్నాయిగూడెం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కన్వీనర్‌గా కర్ల రాజును నియమించారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి జాతీయ బీసీ సంఘం జిల్లా నాయకుడు బట్ట మురళి హాజరై నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరావు, గోపి, రాజేష్, వంశీ, సత్యం ఉన్నారు.

ఆయిల్‌పామ్ పంట సాగుపై అవగాహన

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులకు ఉద్యాన, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి డీ.రమేష్ మాట్లాడుతూ.. ఆయిల్‌పాం సాగు, యాజమాన్య పద్ధతులు అందించే రాయితీ వివరాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. ప్రస్తుతం పండిస్తున్న అన్ని రకాల పంటలను మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంట కింద వేసుకొని ఆదాయం పొందాలని సూచించారు. సర్పంచ్ సునీత, ఏఈఓ సంధ్యారాణి, ఆయిల్ పాం కంపెనీ ప్రతినిధి రాజేందర్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

టేకుమట్ల(రేగొండ): గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ వేణుచందర్ అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని గూడెపల్లిలో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో ఇప్పటి వరకు ఏడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే మరో ఐదు కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ కెమెరాల వల్ల గ్రామస్తులు ధైర్యంగా ఉండవచ్చని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామాల్లోని కూడలీలలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడితే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపెల్లి ప్రసాద్‌రావు, ఎంపీటీసీ, వ్యాపారులు, రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలి

భూపాలపల్లి రూరల్: ఇంటింటికీ రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి అంబేడ్కర్ సెంటర్లో రాస్తారోకో చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా ప్రచారకులు కొత్తూరు రవీందర్ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రచారకులు కొత్తూరి రవీందర్ మహారాజ్, మంద రమేష్, దొమ్మటి రవీందర్, రాజ్ కుమార్, కుమార్, రవి, శ్రీనివాస్, వివిధ మండలాల కర్తలు నాగరాజు, మహర్షి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

కాటారం: మండలంలోని గంగారంలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సివిల్, టాక్స్ ఫోర్స్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాని కొనుగోలు చేసి ఓ ఇంట్లో నిల్వ చేశారనే పక్క సమాచా రం మేరకు దాడులు నిర్వహించి, సూమరు 8 క్వింటళ్ల బియ్యాన్ని పట్టుకోని సీజ్ చేసినట్లు ఎస్సై2 తమశారెడ్డి వెల్లడించారు. ఇంటి యజమాని సత్యనారయణ, బియ్యం కొనుగోలు చేసి నిల్వ చేసిన సంతోష్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఏటూరునాగారం: క్రీడలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



వాజేడు: సీఎం కప్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ



మంగపేట: పోటీలను ప్రారంభిస్తున్న మండల స్పెషలాఫీసర్ రవి



క్రీడలతో మానసికోల్లాసం

ఎస్ఎస్ తాడ్వాయి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరా నగర్ బాలికల ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ క్రీడలు చక్కటి వేదికవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, సర్పంచ్ జాజ చంద్రం, ఎంపీటీసీ నాలి సుమలత, మాజీ మండల అధ్యక్షుడు నూశెట్టి రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: క్రీడలతో మానసికోల్లాసానికి దోహదపడుతాయని ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. సోమవారంమండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో సీఎం కప్ 2023 క్రీడలను అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా నైపుణ్యత పెరగడానికి, ప్రతిభ గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మూర్తి, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీఓ కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని కాఫెడ్ క్రీడా మైదానంలో సోమవారం సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, జెడ్పీటీసీ పాయం రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతదేవి, సర్పంచ్ చిడెం యామిలి, తదితరులు ఉన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్ పర్సన్ నాగజ్యోతి

మంగపేట: మండలంలోని కమలాపురం ఆర్ఎంసీ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మండల స్పెషలాఫీసర్ తుల రవి తహసీల్దార్ శ్రీనివాసులుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్కే తాహెర్ బాబా, ఎంపీఓ ,ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లి నరేష్, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, ఆర్ఐ కుమారస్వామి, పీడీ దేవర భాస్కర్, పీఈటీ రోకుల లక్ష్మణ్, సుజాత, సరిత, రవి, రమేష్, రామయ్య, తుక్కాని శ్రీను, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను మండల కేంద్రంలో సోమవారం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జెడ్పీటీసీ రుద్రమదేవి అశోక్‌లు ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీసేందుకు ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, ఎంపీఓ మమత, ఏపీఓ సునీత, సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంపీటీసీ సభ్యురాలు జంగిలి శ్రీలత, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాజేడు: సీఎం కప్ పోటీలను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపీపీ శ్యామల శారద రిబ్బన్ కత్తి రించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి తల్లడి పుష్పలత, తహసీల్దార్ సయ్యద్ సర్వర్, ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, స్వరూప్ సింగ్ ఉన్నారు.



వెంకటాపురం(ఎం): క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జెడ్పీటీసీ రుద్రమదేవి



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారం: ఖోఖో ఆడుతున్న ఎంపీపీ, జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ



మంగపేట: క్రీడా కారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై తాహెర్‌బాబా

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నిర్వాహకులు

వెంకటాపురం(ఎం): మండలంలోని లక్ష్మీదేవిపేటలో బాలాజీ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ సీసీ సంపత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘం సభ్యులు రమాదేవి, కవిత, రజిత, లావణ్య, రైతులు పత్రి దశరథం, గట్టు శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట



కనిపర్తిలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల(రేగొండ): రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని కనిపర్తిలో రూ.20లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేదలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం రంగయ్యపల్లిలో రేసోజు బ్రహ్మచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్ఎస్ సభ్యత్వ ఇన్సూరెన్స్‌లో రూ.2లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో నాగుర్లపల్లి సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సుస్మాస్వరాజ్, వైద్యాధికారి హిమబిందు, ఎంపీపీ పున్నం లక్ష్మీరవి ఉన్నారు.

అధికారులపై చర్య తీసుకోవాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రజలు

ఏటూరునాగారం: మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం పనులను అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని చిన్నబోయినపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సోమవారం ఉపకేంద్రం వద్ద ఫారెస్ట్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వడ్కాపురం సారయ్య, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, యాకూబ్ మాట్లాడుతూ మండలంలోని చిన్నబోయినపల్లి, పెద్ద వెంకటాపురం, రాయబంధం, హనుమాన్ నగర్, శివాపూర్, గోగుపల్లి, లింగాపూర్, షాపెల్లి, దొడ్ల కొత్తూరు, దొడ్ల, మల్యాల, కొండాయి, ఐలాపూర్, తదితర మారుమూల ఏజెన్సీ గ్రామల ప్రజలు పదిహేను సంవత్సరాలుగా కరెంటు కోతలతో సతమతమవుతున్నారు. వర్షాకాలం సీజన్ వచ్చిందంటే నిత్యం కురుస్తున్న వర్షాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి అనేక గ్రామాలు అంధకారంలో ఉండటమే కాకుండా కొన్ని గిరిజన గ్రామాలలో గిరిజన వాసులు రాత్రి వేళలో కింద నిద్రిస్తున్న సమయాలలో విష కీటకాల కాటుతో బలి అవుతున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానికులు ఎమ్మెల్యే సీతక్క, జెడ్పీ చైర్మన్ జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా సబ్ స్టేషన్ స్థలానికి సంబంధించి 98 సర్వే నంబర్‌లో 30 గుంటల స్థలాన్ని విద్యుత్‌శాఖకు అధికారులకు కేటాయించినట్లు తెలిపారు. కాగా, సబ్ స్టేషన్ పనులు జరుగుతుండగా అటవీశాఖ అధికారుటు అడ్డుకుంటున్నారని వాపోతయారు. వారం రోజుల నుంచి పనులకు ఆటంకం కలిగిస్తూ అక్కడున్నటు వంటి పరికరాలను వెనక్కి పంపిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకుని ఉపకేంద్రం పనులకు క్లియరెన్స్ ఇవ్వాలని లేని పక్షంలో నేడు (మంగళవారం) చిన్నబోయినపల్లి 163 జాతీయ రహదారిపై పదివేల మందితో ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నబోయినపల్లి సర్పంచ్ చేల లక్ష్మి వినయ్, యండీ యాకుబ్, తుమ్మ నరసింహారెడ్డి, గంగు యాకుబ్ రెడ్డి, దూడ సోమయ్య, గంట నారాయణ, ఎస్కే అక్బర్ బాషా, కాళ్ల వెంకన్న, బట్టు హనుమంతు, శ్రీరామ్ నాగేంద్ర, స్వాతి, రామ్ రెడ్డి, వెంకన్న, శరత్, సురేష్, రవి, రాంబాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఎస్ఎస్ తాడ్వాయి: సాయం అందిస్తున్న రమేష్



ఏటూరునాగారంలో..

కన్నాయిగూడెం: మండల పరిధిలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కావిరి మునయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు సభ్యులు మునయ్య సోమవారం పరామర్శించి 25 కేజీల బియ్యం, 3,000 వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ కావిరి పద్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బుల సమ్మయ్య, వెంకన్న, నాగార్జున ఉన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని భీరెల్లి గ్రామంలో మంతెన రాము గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శ్రీరామకృష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్టు చైర్మన్ బాడిశ నాగరమేష్, సర్పంచ్ జాజ చంద్రంతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.4 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వీరస్వామి, వార్డు సభ్యులు బెజ్జూరి వెంకన్న, శ్రీను, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రమేష్, ట్రస్టు సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, వేణు, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని నందమూరినగర్‌కు చెందిన జాడి శ్రీను భవన నిర్మాణ కార్మికుడు గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు సోమవారం రూ.6500ల నగదు ఆర్థిక సాయంగా అందజేశారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ నాగరాజు, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, సర్పంచ్ రామ్మూర్తి, నాయకులు మల్లారెడ్డి, కుమ్మరి స్వప్న చంద్రబాబు, శ్రీను, బోజారావు, ముత్తయ్య, నర్సింగరావు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు

మహదేవపూర్: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే మావోయిస్టులకు ఎవరైన సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని కిష్టారావుపేట గ్రామంలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

పరామర్శ



వెంకటాపురం(ఎం): పరామర్శిస్తున్న తస్లీమా

వెంకటాపురం(ఎం): మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ప్రముఖ రచయిత సందబాబు తల్లి సత్తెమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని సోమవారం ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో..



లక్ష్మీపురంలో పరామర్శిస్తున్న గోవింద్‌నాయక్

ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన అల్లెం భరత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సోమవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి నరసింహానాయక్, సర్పంచ్ వాగ, ఉప సర్పంచ్ వెంకటేశ్, కొమురయ్య, రామకృష్ణ, కల్తి నారాయణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై జీలుగ విత్తనాలు

టేకుమట్ల(రేగొండ): రాయితీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విత్తనాలు మండల కేంద్రంలోని ఆగ్రోస్ షాపులో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు 30 కిలోలకుగాను రూ.842.70 చెల్లించవలసి ఉంటుందన్నారు. వరి పంట వేసే రైతులు తప్పని సరిగా ఈ పచ్చిరొట్టె విత్తనాలు తొలకరి దక్కి దున్ని చల్లుకోని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నితే భూమి సారవంతం అవుతుందన్నారు. విత్తనాలు కావల్సిన రైతులు పాస్‌బుక్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరని తెలిపారు.

ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సోమవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ అంటి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకుడు సతీష్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని, పీసా చట్టలను అధికారులు అమలు చేయటంలో విఫలమవుతున్నారని చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుర్స చంటి, కృష్ణబాబు, నంద కుమార్ తదితరులు ఉన్నారు.

యువత సేవాగుణం కలిగి ఉండాలి



వహీద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ఏటూరునాగారం: యువతకు సేవా గుణం కలిగి ఉండాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రి ఆవరణలో బ్లడ్ డోనర్స్ సభ్యులను సీతక్క ఘనంగా సన్మానించి మాట్లాడారు. అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది అని, రక్తదానము ప్రాణదానంతో సమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ సంఘం అధ్యక్షుడు వహీద్, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహ రావు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలతదేవేందర్, మావురపు తిరుపతి రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి, అధికార ప్రతినిధి ముక్కర లాలయ్య , టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షుడు సరికొప్పుల శ్రీనివాస్, అక్షిత్, లక్కీ, నవీన్ పాల్గొన్నారు.

విరాళం

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి గ్రామపంచాయతీ పరిధీలోని రాంనగర్‌లో ఏర్పాటు చేసిన అభయాంజనేయస్వామి విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే ధనసరి సీతక్క హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. గుడి అభివృద్ధికి విరాళం అందజేశారు. సీతక్క వెంట కాంగ్రెస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఆకుతోట చంద్రమౌళీ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామంలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై కొప్పుల తిరుపతి సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపన వివరాలు ఇలా ఉన్నాయి. బెస్తగూగెం గ్రామంలో గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సూమరు నాలుగు వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. రెండు వందల కేజీల బెల్లంను స్వాధీనం చేసుకోని ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను, సీజ్ చేసిన బెల్లం తదితర సామగ్రిని ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



దాడుల్లో పాల్గొన్న పోలీసులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మల్హర్: మండలంలోని వల్లెకుంట, కొండంపేట గ్రామాలకు చెందిన యాందడ్ల రాజయ్యకు రూ.40 వేలు, పోటు రమేష్‌కు రూ.13,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. దీంతో బీఆర్ఎస్ నాయకులు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు హర్షిణి రాకేష్‌ల ఆదేశాల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మండల నాయకుడు వాల యాదగిరిరావు, కొండంపేట సర్పంచ్ అడ్డూరి కుమారస్వామి, మండల కోప్షన్ సభ్యుడు అయూబ్‌ఖాన్, వల్లెకుంట ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, నాయకులు గట్టయ్య, వేల్పుల లచ్చన్న, యాదండ్ల రామన్న ఉన్నారు.